APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

26-06-2026
శుక్రవారం
హైదరాబాద్
సంపుటి: 17 । సంచిక: 242
పేజీలు: 04 । వెల: 5/-
ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్

FOLLOW:
https://epaper.expresstelugudaily.com



2

క్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో
## ఇందిరమ్మ ఇండ్లు



# నేను గుంపు మేస్త్రీనే..



- నా గుంపులో ఉన్నవారంతా బాగా పనిచేస్తారు
- వారు అడిగింది చేయొద్దనే ఆలోచన నాలో ఉండదు
- కేవలం ఆర్థిక సమస్యల వల్లే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సి వస్తోంది
- బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలను కూడా వాయిదాలుగా ఇచ్చింది
- ఇబ్బందులున్నా.. ఉద్యోగులకు మొదటి తేదీనే జీతం ఇస్తున్నాం
- మూసీని ప్రక్షాళన చేస్తుంటే నా కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు
- మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారు: సీఎం రేవంత్ రెడ్డి
- ఉద్యోగులు, పెన్షనర్ల ప్రమాద బీమా పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం

3

రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వచ్చిందంటే.. అది ఉద్యోగుల వల్లేనని విశ్వసిస్తున్నట్లు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం అమలులో ఉద్యోగుల శ్రమ, సేవ ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తే అది కూడా ఉద్యోగుల కృషితోనే అని నమ్ముతానన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల ప్రమాద బీమా పథకానికి 14 బ్యాంకులతో ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకుంది. హైదరాబాద్ రవీంద్రభారతిలో సీఎం సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు.

# భూకంప విలయం..
## వెనెజువెలా అతలాకుతలం



- ఈ ఘోర విపత్తులో ఇప్పటివరకు 164మంది మృతి
- 971 మందికి గాయాలు
- రిక్టర్ స్కేలుపై 7.5 తీవ్రత నమోదు
- ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు
- మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- వెల్లడించిన ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్
- ఈ క్లిష్ట సమయంలో అండగా ఉంటాం: మోడీ
- తక్షణసాయం చేస్తాం: ట్రంప్



2

వందల ఏళ్ల చరిత్రలో ఎన్నడూ చూడని భూకంపాలు వె నిజువెలా దేశాన్ని వణికించాయి. ఈ భయంకర ప్రకృతి విలయం కారణంగా ఇప్పటివరకు కనీసం 164 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 971 మంది తీవ్రంగా గా యపడ్డారని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ అధికారికంగా వెల్లడించారు. రాజధాని నగరం కరాకస్‌తో పాటు దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో భూకంప తీవ్రత ధాటికి అనేక బహుళ అంతస్తుల భవనాలు, నివాస గృహాలు కుప్ప కూలిపోయాయి. ప్రస్తుతం ధ్వంసమైన కాంక్రీట్ శిథిలాల కింద వందలాది మంది చిక్కుకుని ఉన్నట్లు తెలుస్తోందని, అందువల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ఆందోళనకర అవకాశం ఉందని రెస్క్యూ అధికారులు చెబుతున్నారు.

# మూసీ సుందరీకరణ పేరుతో భారీ స్కాం

- భూముల విలువ పెంచి ప్రైవేటు ప్రయోజనాలకు ఉపయోగించడమే ప్రభుత్వ లక్ష్యం
- ఉద్యమకారులతో కలిసి భూ పోరాటం చేపడతాం
- మూసీ పరిసర ప్రాంతాల్లో త్వరలో పాదయాత్ర నిర్వహిస్తా
- రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పార్టీ అన్ని డివిజన్లలో ఒంటరిగా పోటీ చేస్తుంది
- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

2



విలేకరులు కావలెను
స్నేహిత ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
expresstelugudaily.com
Contacts
తెలంగాణ
95500 21491

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో
ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్లు, యాడ్స్ ఏజెంట్స్ వెంటనే కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు..




# నేను గుంపు మేస్త్రీనే..

**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ బీమా సౌకర్యం కల్పిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలుపడంలో కృషి చేస్తున్న ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఉద్యోగులు, పెన్షనర్ల ప్రమాద బీమా పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రేవంత్ రెడ్డి సమక్షంలో 16 బ్యాంకులతో ప్రమాద బీమా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

**ప్రతి ఉద్యోగికి రూ.కోటి బీమా సదుపాయం..**

ఉద్యోగులకు ప్రమాద బీమాను మొదట సింగరేణిలో ప్రారంభించామని, సింగరేణిలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఇప్పటికే రూ.కోటి చొప్పున చెక్కులు అందజేశామని సీఎం గుర్తు చేశారు. పోయిన ప్రాణాన్ని తెచ్చివ్వలేము కానీ ఆర్థికంగా ఆదుకుని బాసటగా నిలవాలని తెలిపారు. సంస్థ లేదా ప్రభుత్వం కోసం కష్టపడిన వారికి అండగా ఉండాల్సిన బాధ్యత యజమానిపై ఉందని స్పష్టం చేశారు. సింగరేణిలాగే రాష్ట్రంలో ప్రతి ఉద్యోగికి రూ.కోటి బీమా సదుపాయం కల్పించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని కోరానని పేర్కొన్నారు.




**రేవంతన్న అని పిలిపించుకోవటమే ఇష్టం..**

తాను గుంపుమేస్త్రీనేనని, అలా చాలామంది తనను అవహేళన చేశారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందరూ హేళన చేసినా, బాధపడనని, ఈ గుంపంతా తనదేనని తేల్చి చెప్పారు. తన గుంపులో ఉన్నవారంతా చక్కగా తన పనిచేస్తుంటారని కొనియాడారు. కొందరు తాము దొరలమని, గడీలు ఉన్నాయని గొప్పలు చెప్పుకుంటారని ఎద్దేవా చేశారు. తనకు మాత్రం రేవంతన్న అని పిలిపించుకోవటమే ఇష్టమని స్పష్టం చేశారు. ఇష్టం, ప్రేమ ఉంటేనే సీఎంను కూడా అన్నా అని పిలుస్తారని తెలిపారు.

**ఫస్టు తారీఖున జీతాలు ఇస్తున్నాం..**

ఐదేళ్లకోసారి పాలకులు మారినా ప్రభుత్వ ఉద్యోగులు మారరని అన్నారు. గతంలో పదేళ్లపాటు ఉద్యోగులకు 10 తారీఖులోపు జీతం వచ్చేది కాదని, గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలను కూడా వాయిదాలుగా ఇచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వం, ప్రజల కోసం కష్టపడే వారికి సకాలంలో జీతాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నామని, ఆర్థికంగా ఎన్ని ఒడుదొడుకులు ఉన్నా ఫస్టు తారీఖున జీతాలు ఇస్తున్నామని తెలిపారు. తాము అధికారంలోకి రాగానే నెలకు రూ.వెయ్యి కోట్ల చొప్పున బెనిఫిట్స్ చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెల్లడించారు.

**వాళ్లకు మూసీ, మెట్రోతో పని లేదేమో?..**

మూసీని ప్రక్షాళన చేస్తుంటే తన కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారన్న సీఎం మెట్రోను విస్తరిద్దామని తాను ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారని విమర్శించారు. మూసీ నదిని బాగు చేస్తే బాగుపడేదెవరని, మెట్రోను విస్తరిస్తే ఉపయోగం ఎవరికి ఉంటుందని ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌లో ఉన్నవాళ్లకు మూసీ, మెట్రోతో పని లేదేమో కానీ పేదలకు అవసరమని స్పష్టం చేశారు. cRల్లీలో కాలుష్యం నానాటికి పెరిగిపోతోందని వెల్లడించారు.

**మీరు అడిగింది ఇచ్చేందుకు సిద్ధం..**

ఉద్యోగులు అడిగింది చేయొద్దనే ఆలోచన తనలో ఉండదని తెలిపారు. కేవలం ఆర్థిక సమస్యల వల్లే ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సి వస్తోందని అన్నారు. ఉద్యోగులు అక్రమార్కులను కట్టడి చేయాలని, ఆదాయం పెంచాలని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ఆదాయం పెరిగితే మీరు అడిగింది ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.

**ఉద్యోగులపై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా..: భట్టి విక్రమార్క**

ఉద్యోగులపై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో ఎక్కడా ప్రభుత్వ ఉద్యోగులకు ఇలాంటి ప్రమాదబీమా లేదని చెప్పారు. గత ప్రభుత్వం ఉన్నప్పుడు 15వ తేదీ వరకు జీతాలు ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్ సర్కారు చేసిన అప్పులు కడుతూనే ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవితబీమా పథకం పెట్టబోతున్నామని వివరించారు. ఉద్యోగులందరికీ నగదు రహిత చికిత్సలకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.



# గద్వాల్ వీవర్స్ సొసైటీ శారీస్‌ను ప్రారంభించిన సుమా కనకాల, ఎమ్మెల్యే నవీన్ యాదవ్





**హైదరాబాద్, స్నేహిత ఎక్స్ ప్రెస్:** జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 55లో పెద్దమ్మ తల్లి టెంపుల్ సమీపంలో గద్వాల్ వీవర్స్ సొసైటీ శారీ షాప్‌ను యాంకర్ సుమా కనకాల, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు రాంగోపాల్ అగర్వాల్ & ఆకాష్ అగర్వాల్ కలసి ప్రారంభించారు. భారతీయ చేనేత కళా సంపదను సంరక్షిస్తూ, నేత కార్మికుల జీవనోపాధిని బలోపేతం చేయాలనే లక్ష్యంతో 1986 లో శ్రీ రామ్ గోపాల్ స్థాపించిన గద్వాల్ వీవర్స్ సొసైటీ నాలుగు దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తోంది. గద్వాల్ ప్రాంతానికి చెందిన సాంప్రదాయ నేతకళను పరిరక్షిస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ చేనేత సంప్రదాయాలను ఒకే వేదికపైకి తీసుకురావడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. సాంప్రదాయంగా గద్వాల్ చీరలు స్వచ్ఛమైన పత్తితో మాత్రమే నేయబడేవి. కాలానుగుణంగా వినియోగదారుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని, సంప్రదాయ నైపుణ్యాన్ని కొనసాగిస్తూ సిల్క్‌కాటన్ గద్వాల్ చీరలు, స్వచ్ఛమైన పట్టు గద్వాల్ చీరలను కూడా ప్రవేశపెట్టారు. దీంతో గద్వాల్ చీరల ప్రత్యేకతను కాపాడుకుంటూనే వైవిధ్యాన్ని అందించగలిగారు అని సుమా తెలిపారు. సంస్థ ఆవిర్భావ సమయంలో చేనేత రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. నేత కార్మికులకు స్థిరమైన ఆదాయం, గౌరవప్రదమైన జీవన విధానం కల్పించడం, వారి వారసత్వ వృత్తిని కొనసాగించే అవకాశాలు సృష్టించడం ప్రధాన లక్ష్యాలుగా సొసైటీ పని చేస్తోంది అని కస్టమర్లకు మంచి అందుబాటు రేట్లు నాణ్యమైన ఉత్పత్తులు ప్రత్యేకంగా మేము అందిస్తున్నాము అని రాంగోపాల్ తెలిపారు. గద్వాల్ చీరల ప్రత్యేకతలో ప్రధానంగా బాడీ, బోర్డర్ వేర్వేరుగా నేసి సంప్రదాయ ఇంటర్‌లాకింగ్ పద్ధతిలో కలపడం, ఆలయాలు, ప్రకృతి, సాంస్కృతిక అంశాల స్ఫూర్తితో రూపొందించే జరీ డిజైన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. ఒక చీర తయారీకి రోజులు, కొన్ని సందర్భాల్లో వారాల సమయం పట్టడం చేతిపనికి ఉన్న విలువను ప్రతిబింబిస్తుంది అని డైరెక్ట్ గా వీవర్ ప్రైస్ తాము కస్టమర్ కు అందిస్తున్నాము అని ఆకాష్ తెలిపారు. గద్వాల్ చేనేతతో పాటు దేశంలోని ప్రముఖ చేనేత సంప్రదాయాలను కూడా వినియోగదారులకు అందిస్తోంది. ఇందులో కాంచీపురం హ్యాండ్‌లూమ్ పట్టు చీరలు, పైఠాణీ, నారాయణపేట, పోచంపల్లి ఇకత్, ఉప్పాడ, జమ్దాని, బనారసీ తదితర ప్రసిద్ధ చేనేత కలెక్షన్లు కూడా చాలా బాగున్నాయి, నేను కూడా మా ఇంట్లోవాల కోసం రెండు శారీస్ కొన్నాను అని నవీన్ యాదవ్ తెలిపారు.









# విద్యార్థుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది : టీపీసీసీ చీఫ్



**తెలంగాణ బ్యూరో, స్నేహిత ఎక్స్ ప్రెస్:** నీట్ అక్రమాలపై ప్రధాని మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మౌనం దారుణమని, రాజస్థాన్ కోటాలో రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు ఇచ్చారు. ఆర్ఎస్ఎస్ మూలాలున్న వ్యక్తులే నీట్ పేపర్ లీక్‌కు కారణమని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం నీట్ పరీక్ష పేపర్‌ను లీక్ చేశారని ఆయన ఆరోపించారు. గురువారం నారాయణగూడలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఛాత్రోన్ కి గూంజ్ పేరిట విద్యార్థి ప్రజెంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు సామాజిక, విద్యా, సాంకేతిక, యువత అభివృద్ధి తదితర అంశాలపై తమ ఆలోచనలు, సూచనలు, వినూత్న ప్రతిపాదనలను ప్రజెంటేషన్ల రూపంలో వివరించారు. విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత, సమాజాభివృద్ధిపై వారి అవగాహనను ప్రతిబింబించే విధంగా ప్రదర్శనలు సాగాయి. నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలు, పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, యువత భవిష్యత్తుకు సంబంధించిన అనేక అంశాలపై చర్చ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ వల్ల 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమైందని, తల్లిదండ్రుల కష్టాన్ని, విద్యార్థుల శ్రమను పేపర్ లీకులు వమ్ము చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థపై విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకం దెబ్బ తింటోందని, విద్యార్థుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందన్నారు. యువత భవిష్యత్తుతో చెలగాటమాడే వారిని కఠినంగా శిక్షించాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరమని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కాపాడటం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని, దేశ యువత ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ డీసీసీ చీఫ్ మోతా రోహిత్ ముదిరాజ్ మాట్లాడుతూ యువతకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచే వేదికలను కల్పించడం కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, విశ్లేషణాత్మక దృక్పథం మరియు సమాజ నిర్మాణంపై బాధ్యత మరింత పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా, ఛత్రోంకీ గూంజ్ కార్యక్రమం పోస్టర్ ను మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఆదివాసీ సెల్ చైర్మన్, విక్రాంత్ భూరియా, ప్రభుత్వ విప్ బల్మూర్ వెంకట్ లు పాల్గొన్నారు.



Printed, Published, Edited & Owned by **Rathod Vinod Kumar**, Printed At Falcon Printing Press, **SNEHITHA PUBLICATIONS** #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad Town,Sangareddy Dist: Pin :502220, State :Telangana, Published at SNEHITHA PUBLICATIONS #1-2-201,Shop No 2, Khan Street, Zaheerabad, 502220, Dist: Sangareddy, T.S., Editor: **Rathod Vinod kumar**, RNI. No. APTEL/2009/29308, Cell: 9550021491,8341021491Mail :expresstelugudaily@gmail.com